మైలవరంరూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. చిలుకూరు వారిగూడెం హైస్కూల్ విద్యార్థిని వి.జ్యోతిప్రసన్న 584 మార్కులతో హైస్కూల్లో ప్రథమ స్థానంతోపాటు మండలంలో రెండోస్థానం సాధించగా, మందా స్నేహలత 575 మార్కులతో మూడో స్థానం సాధించింది. చంద్రగూడెం జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థిని పి.సత్యశ్రీరమ్య 550, మైలవరం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి టి.గౌరీశంకర్ 560, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.భువనేష్ 542, వెల్వడం జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థి భీమనబోయిన మహేంద్ర 566, చంద్రాల హైస్కూల్ విద్యార్థిని గుణదల సోనీ 504, పొందుగల హైస్కూల్ విద్యార్థి దేవరకొండ సందీప్ 508, మైలవరం ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థిని బి.హర్షవర్ధిని 560 మార్కులు సాధించినట్లు ఎంఈవో ఎల్.బాలు తెలిపారు.


జ్యోతిప్రసన్న


స్నేహలత

ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని గిరిజన, బగుడు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన జి.ధర్వేశ్వరి 557 మార్కులు, బీసీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థి ఎం.రాంచరణ్ 579 మార్కులు సాధించారు. కొండపల్లి జడ్పీ ఉన్నత (బాలికల) పాఠశాల విద్యార్థినులు దేవరకొండ జ్యోత్స్న 581 మార్కులు, ఎం.నాగమనస్విని 580 మార్కులు సాధించారు. వారిని పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.


విద్యార్థునులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


మమతశ్రీ


నరేంద్రబాబు


షాలిని

ఎ.కొండూరు : మండలంలో మొత్తం 410 మంది పరీక్షలకు హాజరుకాగా 330 మంది ఉత్తీర్ణత సాధించారు. పోలిశెట్టిపాడు జడ్పీ పాఠశాల విద్యార్థిని కొప్పుల మమతశ్రీ 583 మార్కులతో తిరువూరు డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం పొందారు. మండల స్థాయిలో ఎ.కొండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి అలవాల నరేంద్రబాబు 569 మార్కులతో ద్వితీయ స్థానం, చీమలపాడు జడ్పీ పాఠశాల విద్యార్థిని తాటికొండ షాలిని 567 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 97.2శాతం ఉత్తీర్ణత, కోడూరులో 97 శాతం, కృష్ణారావుపాలెం డాక్టర్ బాలయోగి గురుకుల పాఠశాలలో 92 శాతం, పోలిశెట్టిపాడు జడ్పీ పాఠశాలలో87.23 శాతం, కంభంపాడు జడ్పీ పాఠశాలలో 68.35 శాతం, ఎ.కొండూరు జడ్పీ పాఠశాలలో 66.67శాతం, చీమలపాడు జడ్పీ పాఠశాలల్లో 69.09శాతం, రామచంద్రాపురం జడ్పీ పాఠశాలలో 82.35 శాతం, ఎ.కొండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో 70.45శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవోలు ఎం. రాజశేఖర్, కేశవరావులు తెలిపారు.

జి.కొండూరు: కోడూరు ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని గోళ్ల ప్రణీత 582 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండల ప్రథమ స్థానం సాధించింది. వెలగలేరు జడ్పీ పాఠశాలకు చెందిన అనుమోలు లలితశ్రీ 567 మార్కులు, కవులూరు జడ్పీ పాఠశాల విద్యార్థిని డి.భవ్యశ్రీ 562, కుంటముక్కల గురుకుల పాఠశాల విద్యార్థిని పి.దివ్యశ్రీ 561, జి.కొండూరు జడ్పీ పాఠశాల విద్యార్థిని పి.కృపశ్రీ 542 మార్కులు, గంగినేనిపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థిని యు.గగన సింధు 508, కట్టుబడిపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థిని కోమటి మీనాక్షి 505, చెవుటూరు జడ్పీ పాఠశాల విద్యార్థిని హంస్సేన్‌బీ 495 మార్కులుసాధించినట్లు ఎంఈవో తెలిపారు.


ప్రణీత

రెడ్డిగూడెం: మండలంలో 88.38 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎమ్మీవో పి.రమేష్‌బాబు తెలిపారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రంగాపురం పాఠశాల విద్యార్థిని మల్లాది ప్రవల్లిక 572 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల ప్రథమ స్థానం సాధించినట్లు ఎమ్మీవో తెలిపారు.


గణేష్ రెడ్డి


సిరివేరు నవ్య

వీరులపాడు: అల్లూరు జడ్పీ పాఠశాల విద్యార్థి గూడురు గణేష్ రెడ్డి 573 మార్కులతో మండల ప్రథమ స్థానంలో, వెల్లంకి జడ్పీ పాఠశాల విద్యార్థిని సిరివేరు నవ్య 570 మార్కులతో ద్వితీ య స్థానంలో, జయంతి జడ్పీ పాఠశాలకు చెందిన ఆజాద్ 567 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఎమ్మీవో జాన్ కెనడీ తెలిపారు. పలువురు వారిని అభినందించారు.

తిరువూరు: స్థానిక జడ్పీబాలిక పాఠశాల విద్యార్థిని కె.తపస్వీ 568 మార్కులు, కోకిలంపాడు జడ్పీస్కూల్ విద్యార్థిని కె.మాధవిసాయి 568 మార్కులు, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి మణికంఠ 565 మార్కులు, గానుగపాడు జడ్పీస్కూల్ విద్యార్థిని ఎస్.మేఘన 553 మార్కులు, మునుకుళ్ళ జడ్పీ విద్యార్థిని కె.పూజిత 551 మార్కులు, ముష్టికుంట్ల జడ్పీస్కూల్‌లో కె.ఛాందినిదేవి 541 మార్కులు, గురుకుల పాఠశాలలో ఎం.అక్షయాప్రదీప్ 533 మార్కులు సాధించారు.


తపస్వీ

విస్సన్నపేట: నర్సాపురం గురుకులం పాఠశాలలో బి.మనిషా 553, పుట్రేల జడ్పీ హైస్కూల్‌లో కంపా సోపి 547, విస్సన్నపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె.కల్యాణి 537 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. నర్సాపురం గురుకులంలో 97 శాతం సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మీవో సుధాకర్ అభినందించారు.


రిజ్వాన

వత్సవాయి: వత్సవాయి జడ్పీ పాఠశాలకు చెందిన ఎస్.కె రిజ్వాన 575 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎమ్మీవో ఎల్.నాగరాజు తెలిపారు. భీమవరం జడ్పీ పాఠశాలకు చెందిన శ్రీశాంత్ రెడ్డి 568తో ద్వితీయ స్థానంలో నిలిచాడు. వత్సవాయి జడ్పీ పాఠశాలలో 55.34 శాతం, పోలంపల్లి జడ్పీ పాఠశాలలో 55.17 శాతం, కంభంపాడు జడ్పీ పాఠశాలలో 72.31శాతం, కన్నెవీడు జడ్పీ పాఠశాలలో 80 శాతం, మంగొల్లు జడ్పీ పాఠశాలలో 86.36 శాతం, భీమవరం జడ్పీ పాఠశాలలో 82.5 శాతం, గోపినేనిపాలెం జడ్పీ పాఠశాలలో 46.15శాతం, మక్కపేట జడ్పీ పాఠశాలలో 72శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎమ్మీవో తెలిపారు.

నందిగామ: నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు కందుల తేజస్వి 569 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, అరిగెల హర్షిత ద్వితీయ స్థానం సాధించింది. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.


కొరదల హిందు

పెనుగంచిప్రోలు: మండలంలో మొత్తం 260 మంది హాజరు కాగా 172 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎమ్మీవో డి.రవీంద్ర నాయక్ తెలిపారు. కేవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కొరదల హిందు 566 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. కొణకంచిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో షేక్ హసీనా 560 మార్కులతో ద్వితీయ స్థానంలో, కె.సాహితి 557 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

కంచికచర్ల రూరల్: పరిటాల జడ్పీ పాఠశాలకు చెందిన ఎస్.కె కుర్షిద్ 549 మార్కులు, గొట్టుముక్కల జడ్పీ పాఠశాల విద్యార్థి జి.వసంత్ 540 మార్కులు, మోగులూరు జడ్పీ పాఠశాల విద్యార్థి ఎస్.కె ముబీనా 498, పెండ్యాల జడ్పీ పాఠశాలలో ఎస్.కె ఆస్మా 514 మార్కులు, గండేపల్లి జడ్పీ పాఠశాలలో ఇ.హారిక 546 మార్కులు సాధించారు.

గంపలగూడెం: మండలంలోని 11 ప్రభుత్వ, 8 ప్రైవేటు పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులు 809 మంది రాయగా 752 మంది ఉత్తీర్ణత సాధించి 92.95 శాతం పాస్ అయ్యారని ఎమ్మీవో పి.వి.డి.ఎల్ నరసింహారావు తెలిపారు. గంపలగూడెం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎన్.శిరీష 577 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, కనుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.హేమంత్ రెడ్డి 572 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఊటుకూరు జడ్పీ పాఠశాల విద్యార్థి పి.పవన్ 564 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు.

జగ్గయ్యపేట రూరల్: మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో 807 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 639 మంది ఉత్తీర్ణులయ్యారని 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో చిట్టిబాబు తెలిపారు. గౌరవరం జడ్పీ పాఠశాలకు చెందిన నెట్టెం మురళీ వెంకట సాయి 578 మార్కులు సాధించగా, గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని ప్రవల్లిక 577, పోచంపల్లి జడ్పీ పాఠశాల విద్యార్థి యోగానంద్ 569 మార్కులు సాధించారని చెప్పారు. ఆయా పాఠశాలల్లో 80 శాతం పైగా ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.


మురళీ వెంకట సాయి

ఉరుసు మత సామరస్యానికి ప్రతీక

కంచికచర్ల రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తుర్లపాడు దర్గా ఉరుసు ఉత్సవాలు మత సామరస్యానికి నిదర్శమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పెండ్యాల గ్రామంలో ఉరుసు వేడుకలను ఆమె బుధవారం ప్రారంభించారు. హజరత్ అబూ బకర్ బడేమియా స్వామి ఉరుసు ఉత్సవాలు హిందూ, ముస్లింల ఐక్యతకు మత సామరస్యానికి ప్రతీక, కుల మత ధనిక పేద తారతమ్యం లేకుండా పెండ్యాల గ్రామస్తులు ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగా నిర్వహిస్తారు. ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా అలంకరించి స్వామి ఉరుసును ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సౌమ్య మాట్లాడుతూరాష్ట్రంలోనే పెండ్యాల గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు.


భోజన ప్యాకెట్లు అందిస్తున్న తంగిరాల సౌమ్య

హిందూ, ముస్లింల ఐక్యతకు ఈగ్రామం చిహ్నం అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు కోగంటి బాబు, టీడీపీ నాయకుడు షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, ఎంపీపీ మలక్ బషీర్, పెండ్యాల వచ్చి ఉరుసు ఉత్సవాన్ని తిలకించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

● ఎమ్మెల్యే కొలికపూడి

తిరువూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందించగా ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల వివిద శాఖల అధికారులు, ఆయా మండలాల ప్రజలు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

వత్సవాయి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ వారి కుటుంబ సభ్యులకు డబ్బాకుపల్లిలో బుధవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమేరాల ఏర్పాటుకు విరాళం

గంపలగూడెం: ఆర్లపాడు గ్రామ భద్రతను మెరుగు పర్చేందుకు టీడీపీ నాయకులు కిలారు కిషోర్, చావా సతీష్, పసుపులేటి మాధవరావులు గ్రామంలో సీసీ కెమేరాల ఏర్పాటుకు రూ.80 వేలు విరాళం కింద ఎస్సై శ్రీనివాసరావుకు బుధవారం అందించారు.

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

నందిగామరూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లగిరి గట్టుపై ఉన్న అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త హనుమేశ్వరరావు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో చెరువుల్లో పూడికతీత పనులు చేయాలి

ఎ.కొండూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చీమలపాడు గ్రామంలోని పెద్ద చెరువు, ఊరచెరువు పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించాలని టీడీపీ గ్రామ అధ్యక్షుడు బెజవాడ శంకర్ అధికారులను కోరారు. స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఎన్నిసార్లు అడిగినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. తక్షణం వేసవి కాలంలోనే పూడికతీత, జంగిల్‌క్లియరెన్స్ పనులు చేయాలని అధికార్లను కోరారు. బెజవాడ సాంబయ్య, వెంగయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

మైలవరంరూరల్ : మండలంలోని గణపవరంలో శ్రీదాసాంజనేయస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య శిఖర ధ్వజ పునః ప్రతిష్ఠా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుల మంత్రోచ్ఛరణలు, వేలాది మంది భక్తుల నడుమ పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఎస్సై కె.సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.


కుమారుడి వివాహానికి తాతయ్యకు ఉమా ఆహ్వానం

జగ్గయ్యపేట: మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తన కుమారుని వివాహం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నివాసానికి వచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సోదరులు, మండల పార్టీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కుట్రలు

మైలవరంరూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): దేశ ఐక్యతను దెబ్బతీయాలనే కుతంత్రంతో ఉగ్రవాదులు పిరికిపంద చర్యలు పాల్పడుతున్నారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ) అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ జెండా అవనతం చేశారు. ఈ సందర్భంగా మౌనం వహించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన పోనకళ్ల నవ్యశ్రీ, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, పురమా సతీష్, మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మ, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: కశ్మీర్‌లో జరిగిన మారణకాండపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ఖండించాయి. బుధవారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య దాడిని ఖండించారు. హింస ద్వారా ఏమీ సాధించలేరని, దేశంలో అశాంతిని సృష్టించేందుకే ఉగ్రమూకలు ఇలా ప్రవర్తించాయన్నారు. మృతులకు నివాళి అర్పించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతులకు ఆత్మశాంతి కలగాలని ప్రార్థించారు. బీజేపీ నాయకుడు బండారు కేదార్‌నాథ్ ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించారు. బీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదులపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.


విస్సన్నపేటలో సంతాపం తెలుపుతున్న జన సైనికులు

విస్సన్నపేట: జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రదాడుల్లో మృతి చెందిన యాత్రికులకు సంఘీభావంగా జనసేన పార్టీ మూడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. బుధవారం విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో పార్టీ జెండాను సగానికి కిందకు దింపి మృతులకు సంతాపం ప్రకటించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. షేక్ యాసిన్, సీతారామస్వామి, అడపా శ్రీనివాసరావు, నందమూరి వెంకటేశ్వరరావు, కె.హరీష్‌లు పాల్గొన్నారు.





ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235060

HOUSE FOR SALE

» 40,000/- అద్దె కలిగిన చ.గ. 89.47 రు 9 పోర్షన్‌లు, 9 సర్వీసులు గల పడమర ఉత్తరం కార్నర్ 3 అంతస్థుల బిల్డింగ్ అమ్మబడును. కొత్తపేట, 1-టౌన్, VJA. Cont : 98481 13815, 98857 40131
AJB - 235057

FLATS FOR SALE

» Newly constructed SKR Heights. 2 BHK flat.1200sft, East phase. ayyappanagar, veerasawarkar road, Vijayawada. Contact: 98492 33345
AJB- 235022

WANTED

» Wanted Electrical & Instrumentation engineer 3-5 yrs experience with BTech Electrical & instrumentation, 30-50K per month salary location: Eluru, Eluru district, West Godavari Contact: PreUnique India Private limited, Contact: 9989196919, 9849494331
AJN-228367

EDUCATION

» అనుభవజ్ఞులైన నిపుణులచే మీ పిల్లలకు చక్కటి HANDWRITING (10 DAYS)లో నేర్పించబడును. (Telugu, Hindi, English, Printing & Cursive) TEACHER'Sకి కూడా Handwriting Training Classes Conduct చేయబడును. (Online & Offline) 100% Handwriting Improvement. ✆ 97050 90742, 97050 90774
AJB- 235154

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రియల్ ఎస్టేట్

» వేగంగా అభివృద్ధి చెందుచున్న ఆంధ్రప్రదేశ్, హనుమాన్ జంక్షన్ మల్లవల్లి ఇండస్ట్రియల్ హబ్‌కు సమీపంలో ఇన్‌స్టాల్‌మెంటులో ప్లాట్లు కలవు సంప్రదించండి: 94944 41219
AJB- 235058

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ. 220/- ప్రతి అదనపు లైనుకు రూ. 45 కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ మునునూరి వెంకట రమణమ్మ గారు
భర్త : (లేటు) నాగేశ్వరరావు గారు, గుంటుపల్లి, విజయవాడ రూరల్

ఆదర్శ గృహిణిగా, మాతృమూర్తిగా, చెరగని చిరునవ్వుతో మా అందరికీ ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు పంచి, కుటుంబ ఉన్నతికై శ్రమించిన మీరు భౌతికంగా దూరమవడం మాకు తీరని లోటు.. మీ మధుర జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా హృదయాలలో పదిలంగా నిలిచి ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా అశ్రునయనాలతో భగవంతుడిని ప్రార్థిస్తూ...

కుమార్తెలు - అల్లుళ్ళు
వేమూరి విజయలక్ష్మి - రామారావు
కోగంటి కృష్ణకుమారి - సత్యనారాయణ
చెనుమోలు పద్మజ - శోభనా చలపతిరావు

కుమారులు - కోడళ్ళు
మునునూరి రాంబాబు - అనిత
మునునూరి శ్రీనివాసరావు - సుజాత

మనుమలు - మనుమరాలు : వేమూరి రమేష్ - బిందు, వేమూరి సురేష్ - జ్యోతి వేమూరి రాజేష్ - భవాని, వేమూరి సుధీర్ - నవీన

మనుమరాలు - మనుమలు : సుంకర దివ్య - భార్గవ్, వెలగపూడి నవ్య - ప్రేమ్‌చంద్ తుమ్మల శ్రీలక్ష్మి - శశికృష్ణ, ముల్లగురు కళ్యాణి - భార్గవ్ రావులపల్లి సాయి నిఖిత - ప్రదీప్ కుమారి మునునూరి మౌల్య - --

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	120, 129, 140
చికెన్ విత్ స్కిన్	226
చికెన్ స్కిన్‌లెస్	236

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.420

దుర్గగుడిలో అన్నప్రసాద వితరణకు విరాళాలు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వర దేవస్థానంలో అన్నవితరణకు విజయవాడకు చెందిన దాత ఎల్.నారాయణ బుధవారం రూ.1,01,116లు విరాళం అందించారు. ఒంగోలుకు చెందిన మరోదాత డి.శివకృష్ణ అన్నవితరణకు లక్ష రూపాయలు విరాళం అందించారు. దాతలకు, కుటుంబ సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అధికారులు, అర్చకులు వీరికి లడ్డూ ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం అందించారు. .

పది ఫలితాల్లో మున్సిపల్ స్కూల్స్ సత్తా

కార్పొరేషన్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 2544 మంది పరీక్షలు రాయగా 2016 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 79.24శాతం ఉత్తీర్ణతను సాధించాయి. నగరంలో 29 పాఠశాలల్లో పీఎంఆర్ఆర్ ఎంసీహెచ్ స్కూల్ నుంచి 44 మందికి గాను అందరూ, ఎండీ అలీపురం ఎంసీహెచ్ స్కూల్16 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించి 100శాతం రికార్డు నమోదు చేశారు. ఏకేటీపీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.ప్రణీత్‌కుమార్ 592 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. జీడీఈటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.నేహప్రియ 590, పి.అంజలి 588, ఎంమనోజ్‌కుమార్ 580 మార్కులు సాధించారు. వారిని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్యనారాయణపురం, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో ఏకేటీపీఎం విద్యార్థులు సత్తాచాటారు. సత్యనారాయణపురం ఏకేటీపీఎం పాఠశాల విద్యార్థి అత్యధికంగా 592 మార్కులు సాధించాడు. ఈ పాఠశాల నుంచి 320 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 259 మంది ఉతీర్ణత సాధించారు. నగరపాలక సంస్థపాఠశాలలో చదివిన కె.ప్రణీత్ (592/600)మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. 58 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఇతని తండ్రి శంకరరావు తాపి పని చేస్తుంటాడు. ప్రణీత్‌ను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అభినందించారు.

డీఎస్ఎంసీ విద్యార్థుల విజయకేతనం



కె.సుమంత్ దుర్గాప్రసాద్ జయశ్రీ శ్యామసుష్మ పవిత్ర

విద్యాధరపురం: విద్యాధరపురం దళవాయి సుబ్బ రామయ్య నగరపాలక సంస్థ(డీఎస్ఎంసీ) హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 89 మంది పరీక్షలు రాయగా, 78మంది ఉత్తీర్ణులయ్యారు. కామినేని సుమంత్(578/600) ప్రథమ, మచ్చ దుర్గాప్రసాద్ (564/600) ద్వితీయ, వెన్న జయశ్రీ (559/600)తృతీయ, ఆర్.శ్యామసుష్మ (555/600) నాలుగు, జి.పవిత్ర (551/600) మార్కులతో ఐదో స్థానంలో నిలిచారు. 11 మంది 500 నుంచి 550లోపు మార్కులు సాధించారు.

ఎస్ఎంఏ విద్యార్థినికి 574..



జెహరాబి

భవానీపురం మసీదు రోడ్డులోని ఎస్ఎంఎ ఖుద్దూస్ మునిసిపల్ పాఠశాల విద్యార్థిని జెహరాబి (574/600) మార్కులు సాధించింది. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆ విద్యార్థినిని ఎక్స్ ఖాతాలో అభినందనలు తెలిపారు

పీఎస్ఎంసీ జీహెచ్ స్కూల్‌లో..



రజియా సుల్తానా సుజయ్ గోవర్ధన్ లక్ష్మీ నాగప్రసన్న

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని గాంధీజీ నగరపాలక సంస్థ ఉన్నతపాఠశాలలో 34మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వైఎస్ఆర్ కాలనీకి చెందిన షేక్ రజియా సుల్తానా (560/600)మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. కోలా సుజయ్ (545/600) ద్వితీయ, కె.గోవర్ధన్ (475/600) తృతీయస్థానం సాధించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు.

పాదర్తి సుందరమ్మ నగరపాలక సంస్థ పాఠశాలలో..

పాదర్తి సుందరమ్మ నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాలలో మొత్తం 61 మంది పరీక్షలకు హాజరుకాగా, 55 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.లక్ష్మి నాగ ప్రసన్న (572/600) మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

పశ్చిమలో 88 శాతం ఉత్తీర్ణత : ఎంఈవో - 2

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో - 2 సోమశేఖర్ నాయక్ తెలిపారు.

శ్రీకౌతా సుబ్బారావు స్కూల్‌లో 92శాతం ఉత్తీర్ణత

కేదారేశ్వరపేట: 35వ డివిజన్ పూర్ణానందంపేటలోని, శ్రీకౌతా సుబ్బారావు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు 36మంది పరీక్షలు రాయగా 33మంది ఉత్తీర్ణత సాధించారు. పి.అక్షయ (586/600) ప్రథమ, సోహేల్‌ఖాన్ (559/600)ద్వితీయ, కౌశిక్, షాలేమ్ రాజులు (545/600)మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 9మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారు. గత ఏడాది 90 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం 92శాతం ఉత్తీర్ణత సాధించారు.

శ్రీకర్నాటి రామ్మోహన్ పాఠశాలలో..



తేజో వైష్ణవి లలిత ప్రణవి ప్రభాత్‌కుమార్

గవర్నర్‌పేట: సూర్యారావుపేటలోని శ్రీకర్నాటి రామ్మోహన్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో 59 మందికి 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బి.తేజో వైష్ణవి (565/600), ఎస్.లలిత (546/600), పి.ప్రణవీ (537 /600), బి.ప్రభాత్‌కుమార్ (534/600), కె.పవన్ కృష్ణ తేజ (532/600), ఎస్‌కే మతీన్‌మజ్ (529/600) స్కూల్ టాపర్స్‌గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బొండా ఉమా

పాయకాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): 61వ డివిజన్ శాంతినగర్‌లో రూ.21.52 లక్షలతో నిర్మించిన మలేరియా సర్కిల్-3 కార్యాలయాన్ని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. సమస్యలు లేని నియోజకవర్గంగా సెంట్రల్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. ఆకుల సూర్యప్రకాష్, దాసరి దుర్గారావు, పొలిశెట్టి అమ్మారావు, దాసరి ఉదయశ్రీ, ఉమ్మడి వెంకట్రావు పాల్గొన్నారు.

టీడీపీకి కార్యకర్తలే అండ

టీడీపీ సెంట్రల్ కార్యాలయంలో 27వ డివిజన్ నూతన కమిటీ నియామకం బుధవారం జరిగింది. డివిజన్ అధ్యక్షుడిగా దాసరి జయరాజు, కార్యదర్శిగా మల్లంపల్లి సురేష్,ఇన్‌చార్జిగా నవనీతం సాంబశివరావు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు. ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లు జరుగుచున్నవి.
త్రివేణి కాలేజెస్
Top in Academics... Best in Placements...
DEGREE : B.Sc., (Comp. Science), B.Sc., (Data Science) B.Com., (Computers), INTER : MPC, MEC, CEC
బాలికల క్యాంపస్ : NSM స్కూల్ రోడ్డు, పటమట, 8897313456, 8790466755
బాలికల క్యాంపస్ : సీతారామపురం సిగ్నల్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. సెల్ : 9393965566, 9346036644.
బాలుర క్యాంపస్ : #11-415, చలసాని కాంప్లెక్స్, ట్రెండ్స్ ప్రక్కన, పాత చెక్‌పోస్ట్ సెంటర్, ఆటోనగర్ టెర్మినల్ దగ్గర, సెల్: 8897813456, 8790466766
THINK OF PLACEMENTS - JOIN IN TRIVENI

ప్రకటన

నా క్లయింటు అయిన విజయవాడ-1, మార్వాడి టెంపుల్ స్ట్రీట్, డోరు నెం.11-56-02 రు కాపురస్తులు Vasanth Raj Sha, S/o. Kushal Raj Sha గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..
విజయవాడ కాపురస్తులు అడుసుమిల్లి వెంకటేశ్వర ప్రసాద్ గారి భార్య పాతూరి సుధారాణి అలియాస్ అడుసుమిల్లి సుధారాణి గారి పిన తండ్రి గారైన పాతూరి ఉమామహేశ్వరరావు గారి తదనంతరం వారసత్వనా జాయింటు హక్కులు కలిగినట్టి స్థిరాస్తిని వారు వారి సోదరీమణులు కలసి ది.17-10-2023వ తేదీన పటమట సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ద.నెం.14614/2023రుగా రిజిష్టరు చేసుకున్న పార్టీషన్ దస్తావేజు రీత్యా సి-షెడ్యూలు వాటాగా సంక్రమించిన విజయవాడ, కొత్తపేట, మేకల వారి వీధిలో గల NTS No. 553, Rev No. 4, Block No. 8, New Door No. 11-12-7 దాఖలా చ.గ. 177-60లు స్థలము, గ్రౌండు, ఫస్టు ఫ్లోర్లు, మేడ భవంతి కట్టడము గల ఆస్తిని వారు ప్రత్యేకముగా స్వాధీనపరచుకొని పన్నులు వగైరాలు ఆమె పేరుతోనే చెల్లించుకొనుచూ సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచూయున్న ఆస్తిలో 1/2వ వంతు అనగా, చ.గ.88-8లు అనిర్దిష్టపు స్థలము మరియు ఫస్టు ఫ్లోరు దాబాను విక్రయించుటకు విక్రయ ప్రయత్నము చేయగా సదరు ఆస్తిని క్రయం పొందుటకు నా క్లయింటు వారితో ఒప్పందము చేసుకొనియున్నారు. కావున పైన తెల్పిన స్థిరాస్తి కొనుగోలుపై ఎవ్వరికైనా ఏ విధమైన అభ్యంతరములు, క్లెయిములు, కోర్టు డిక్రీలు, హక్కులు, బాధ్యతలు, జాయింటు భాగలబ్ధ తగాయిదాలు, పాసేజి రైట్స్ మొదలగునవి ఉన్నచో యీ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 దినములలో యీ క్రింది అడ్రసుకు లిఖిత పూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా తెలియజేయవలెను. అట్లు నిర్ణీత గడువు లోగా ఎవ్వరునూ ఎట్టి అభ్యంతరములు తెలియపరచనిచో నా క్లయింటు పైన తెల్పిన ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింటు పేరుతో గాని నా క్లయింటు కోరిన వారి పేర్లతోగాని రిజిష్టరు క్రయ దస్తావేజును పొందగలరనియూ, గడువు తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవనియూ తెలియజేయడమైనది.

టి. శ్రీహరిరావు, B.Sc., B.L, అడ్వకేట్ & నోటరీ
గాంధీనగర్, విజయవాడ - 520 003., యన్.టి.ఆర్. జిల్లా

GRAND GALA RELEASE FROM TOMORROW
at NAVRANG A/c
SPINE THRILLING MOVIE WITH A LOT OF FRIGHTENING NIGHT MARGS. SEE AND FEEL THE THRILL OF IT
చూసినంతసేపు ఎంతో భయంను పుట్టించే సన్నివేశాలు.


ENGLISH (DAILY 2 SHOWS)
11:45 AM, 9-45 PM
కార్టూన్ యానిమేషన్‌తో తీయబడిన భారీ చిత్రం. చిన్నపిల్లలకు 3డిలో ఎంతో కనులపండుగగా మరియు భయము కలుగునట్లుగా చిత్రీకరించబడి ఎన్నో ప్రశంసలను అందుకున్న మేటీ చిత్రం. 3డిలో యీ చిత్రంను చూసి ఆనందించండి.


(MANDARIN)
With Telugu SubTitles
2 ఆటలు : 3-00PM, 6-30PM
ADVANCE BOOKING OPEN ONLINE " BOOK MY SHOW"

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : అజిత్‌సింగ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరమ్మతుల కారణంగా తోటవారి వీధి, వైఎస్సార్ రోడ్డు, సిద్ధార్థ వీధి, సాగి హనుమంతరావు వీధి, వినాయక కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నకిలీ యాప్‌తో రూ.1.50 లక్షల టోకరా

అజిత్‌సింగ్‌నగర్: వాట్సప్ గ్రూప్‌ల్లో వచ్చిన నకిలీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న ఓ వ్యక్తి ఖాతా నుంచి నగదు కాజేసిన ఘటనపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. కృష్ణాహోటల్ సెంటర్‌కు చెందిన పి. చినబాబు వాట్సప్ గ్రూప్‌లో వచ్చిన పీఎం కిసాన్ యోజన పేరుతో ఉన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అనంతరం అప్లికేషన్ పూర్తి చేసే క్రమంలో ఫోన్‌కు ఓటీపీ రాగా నెంబరును నమోదు చేశాడు. అనంతరం తన ఖాతా నుంచి రూ. 1.50 లక్ష విత్‌డ్రా అయినట్లుగా మెసేజ్ వచ్చింది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యారు చేశాడు.

తాగునీటిలో పెరిగిన స్వచ్ఛత : ధ్యానచంద్ర

విద్యాధరపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వేసవిని దృష్టిలో పెట్టుకుని నగరవాసులకు శుద్ధిచేసి మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకు న్నట్టు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. హెడ్ వాటర్ వర్క్స్‌లోని నీటిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి శుభ్రత పెరిగిందని, నగర వాసులకు సరిపడా మంచినీటిని అందించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిల్టర్ బెడ్‌ల పనితీరు తగ్గి నీటి సరఫరాకు అంతరాయం కలుగుతున్న దృష్ట్యా దీనిని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రీ క్లోరినేషన్ మోతాదును కూడా పెంచి, ప్రవాహ మార్గంలో క్రిస్టల్ ప్యాకెట్లను



డ్రైన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

అమర్చి దుర్వాసనను నియంత్రిస్తున్నట్లు తెలిపారు. ఫిల్టర్ బెడ్లను శుభ్రపరిచేందుకు సిబ్బంది సంఖ్యను కూడా పెంచినట్టు తెలిపారు. ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. హెడ్‌వాటర్ వర్క్స్‌లో శుద్ధి చేసిన నీటి ఉత్పత్తి 185 మెగా లీటర్ పర్ డే (ఎంఎల్‌డీ) నుంచి 204 ఎంఎల్‌డీకి పెరిగిందన్నారు.

డ్రైన్లలో పూడిక తీయాలి

పాయకాపురం : నగరం నుంచి నగర శివారు వరకు డ్రైన్లలో పూడికలు తీయాలని అధికారులకు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా బుధవారం రాధానగర్, ఎక్సెల్‌ప్లాంట్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, ముస్తాబాద్ రోడ్డులోని ఔట్‌ఫాల్ డ్రైన్లను పరిశీలించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్‌లో పారిశుధ్య నిర్వాహణ తీరును పరిశీలించి, పరిసరాల పరిశుభ్రతలో ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



విజయవాడ	అలంకార్	మచిలీపట్నం	రేవతి
విజయవాడ	శైలజ	గుడివాడ	ABR సినిమాస్
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	ఉయ్యూరు	దీపక్‌మహల్
విజయవాడ	జయరామ్	కైకలూరు	మాగంటి
లబ్బీపేట	పివిపి సినీపోలీస్	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణటాకీస్
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	నూజివీడు	మినిసత్యనారాయణ
అశోక్‌నగర్	పవర్‌సినీపోలీస్	ఇబ్రహీంపట్నం	స్వర్ణసినీమ్యాక్స్
వన్‌టౌన్	సాయిరామ్‌స్క్రీన్స్	కంచికచర్ల	శ్రీనివాస
వన్‌టౌన్	సౌమ్య	నందిగామ	లక్ష్మీప్రసన్న
పాయకాపురం	రవీంద్రసినిమాస్	జగ్గయ్యపేట	శ్రీఅలంకార్‌సినిమాస్
గుణదల	రామ్‌సినిమాస్	మైలవరం	నారాయణ
కానూరు	శ్రీవిజయలక్ష్మి	తిరువూరు	?
పోరంకి	వెంకటకృష్ణ	విస్సన్నపేట	శ్రీరామ్
కంకిపాడు	శ్రీవిజయలక్ష్మి		

MODEL FILMS release
Cell : 96762 71234

జక్కంపూడి హౌసింగ్ కాలనీలో కార్డన్ సెర్చ్

చిట్టినగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): దొంగతనాలను, బ్లేడ్‌బ్యాచ్, రౌడీషీటర్లు, అల్లరిమూక ఆగడాలను అరికట్టేందుకు బుధవారం జక్కంపూడి హౌసింగ్‌కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇన్‌చార్జి డీసీపీ జి.రామకృష్ణ, వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్డన్ సెర్చ్‌లో ఆరుగురు సీఐలు, 17మంది ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్‌తో కలిపి మొత్తం 103మంది సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. కాలనీని బ్లాక్ చేసి ప్రతివాహనాన్ని ఆపి రికార్డులు తనిఖీ చేశారు. బ్లాక్‌లకు పోలీసులు వెళ్లి అక్కడ ప్రజలను సమస్యలు అడగటంతోపాటు అనుమానితుల వివరాలను, స్థానికుల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనుమానితులందరి ఐరిష్ తీయించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి ఆరా తీశారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చుట్టు పక్కలవారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని పోలీసులు స్థానికులకు సూచించారు. ఇటీవల జరిగిన వివాదాలను అందుకు కారణాలు వంటి అంశాలపై దృష్టి పెట్టారు. రికార్డులు లేని 50 ఆటో, బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఐరిస్ తీసి అందులో పాతనేరస్థులు ఐదుగురిని గుర్తించారు. ఇంటి పరసరాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయాలన్నారు. నాలుగు నిమిషాల్లో మీ దగ్గరకు వస్తారని తెలిపారు. అల్లరిమూకలు, గంజాయి, మద్యం తాగి అల్లర్లు చేస్తే శిక్షలు తప్పవని యువకులను హెచ్చరించారు. కార్డన్ సెర్చ్‌లో కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన్న కొండలరావు, సీఐలు గురుప్రకాష్, చంద్రశేఖర్, ఉమామహేశ్వరరావు, కృష్ణమోహన్, లక్ష్మీనారాయణ ఎస్సైలు, ఏఎస్సైలు పాల్గొన్నారు.



కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది, నివాస గృహంలో తనిఖీలు



బీఆర్‌టీఎస్ రోడ్డులో ర్యాలీ   పంజా సెంటర్‌లో ముస్లింల నిరసన

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ర్యాలీ

సత్యనారాయణపురం, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): హిందూ జేఏసీ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం బీఆర్‌టీఎస్ రోడ్డఆదిశంకరాచార్య సర్కిల్ వద్ద బుధవారం కాగడాలతో నిరసన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శైవక్షేత్రపీఠాధిపతి శివస్వామి మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గావ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది హిందువులపైన జరిగిన దాడి కాదని భారతీయుడి పైన జరిగిన దాడి అన్నారు. ర్యాలీ బీఆర్‌టీఎస్ రోడ్డు నుంచి శారదాకాలేజి జంక్షన్ వరకూ సాగింది. వేముల హజరత్తయ్యగుప్తా, వీహెచ్‌పీ నాయకులు అవుటుపల్లి శివప్రసాద్, రాఘవ రాజు ఆర్ఎస్ఎస్ కర్యాకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్..

వన్‌టౌన్ : ఉగ్రవాదుల దాడి పిరికి పందల చర్యల అని పలు రాజకీయ పార్టీల నాయకులుఅన్నారు. బుధవారం సాయంత్రం కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ప్రదర్శన నిర్వహించారు. నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, గురునాథం, అన్సారీ, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

పంజా సెంటర్ వద్ద...

ఎంసీపీఐ(యూ)పార్టీ ఆధ్వర్యంలో పంజా సెంటర్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె.ఖాదర్ బాషా మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు తీయమని ఏ మత గ్రంథంలో లేదన్నారు. ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఎస్‌డీ సలీం, ఎస్‌కే అజాద్, వానపల్లి గంగాధర్, ఎస్‌కే తాజ్ పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్: జమ్మూకాశ్మీర్ ఘటనలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తు బుధవారం కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహిచారు. ఆంధ్రప్రభ కాలనీలోని వైసీపీ కార్యాలయం నుంచి అమెరికన్ హాస్పిటల్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ పర్యాటకులను దారుణమన్నారు. ఉగ్రవాద చర్యను ఖండించాలన్నారు.

పాయకాపురం: పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం కీ క్యోఇకు కరాటే అకాడమి విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాష్‌నగర్‌లో విద్యార్థులు చేతికి నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. అకాడమి కోచ్ బల్లం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి

అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు(8) మంగళవారం రాత్రి మృతి చెందాడు. అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన బాలుడు ఎంకే బేగ్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. పది రోజుల క్రితం వాంతులు చేసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి బాలుడు మృతి చెందాడు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడిలో వ్యక్తికి గాయాలు

చిట్టినగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వైఎస్సార్ కాలనీకి చెందిన గుర్రం శివ, తన బంధువుతో కలిసి మంగళవారం రాత్రి కొత్త పాతరాజరాజేశ్వరి పేటలోని ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా వైఎస్సాఆర్ కాలనీ సమీపంలోని ఓ బార్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు గొడవ పడుతుండగా, గొడవలు పడవద్దని చెప్పిన శివపై వారిలోని ఒక వ్యక్తి దాడి చేశాడు. గాయపడిన శివను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శివ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

సత్యం ఆస్తులను జప్తు చేయాలి : పోతిన

వన్‌టౌన్ : చీటీల పేరుతో అధిక వడ్డీలు వసూలు చేసి మోసం చేసిన కూరపాటి సత్యనారాయణ అలియాస్ సత్యం ఆస్తులను జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని బుధవారం వైసీపీ నాయకుడు పోతిన మహేష్ సీఐడీ డీజీకి ఫిర్యాదు చేశారు. సుమారు రూ.150 కోట్లు ఎగ్గొట్టి కుట్రలు చేస్తున్నాడన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

కుమార్తెలు కనిపించడంలేదని ఫిర్యాదు

అజిత్‌సింగ్‌నగర్ : తన ఇద్దరు కుమార్తెలు కనిపించడం లేదని బుధవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మంగళవారం పని కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తిరిగి వచ్చే సరికి ఇంట్లో ఉండాల్సిన ఇద్దరు కుమార్తెలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే ప్రాంతానికి చెందిన అన్నదమ్ములైన ఇద్దరు యువకులపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విజయవాడ	స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం	సిరికృష్ణ
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	ఊర్వశి INOX	గుడివాడ	ABR సినిమాస్
ఎంజీరోడ్	లైలా INOX	ఉయ్యూరు	శాంతి
లబ్బీపేట	పివిపి సినీపోలీస్	కైకలూరు	వెంకటరమణ
లబ్బీపేట	పివిఆర్‌సినిమాస్	గన్నవరం	శాంతి
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	నూజివీడు	ద్వారకకాంప్లెక్స్
పటమట	LEPL INOX	ఇబ్రహీంపట్నం	స్వర్ణసినీమ్యాక్స్
అశోక్‌నగర్	పవర్‌సినీపోలీస్	కంచికచర్ల	పివిఆర్‌సినీప్లెక్స్
వన్‌టౌన్	సాయిరామ్‌స్క్రీన్స్	నందిగామ	విజయ
భవానీపురం	స్వాతి	జగ్గయ్యపేట	శ్రీఅలంకార్‌సినిమాస్
పాయకాపురం	రవీంద్రసినిమాస్	మైలవరం	సంఘమిత్ర
గుణదల	రామ్ సినిమాస్	తిరువూరు	న్యూప్యాలెస్
కానూరు	శ్రీవిజయలక్ష్మి		
పోరంకి	బాలాజీసినివిల్లా		

Annapurna Studios (P) Ltd release

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235060

రియల్ ఎస్టేట్

» వేగంగా అభివృద్ధి చెందుచున్న ఆంధ్రప్రదేశ్, హనుమాన్ జంక్షన్ మల్లవల్లి ఇండస్ట్రియల్ హబ్‌కు సమీపంలో ఇన్‌స్టాల్‌మెంటులో ప్లాట్లు కలవు సంప్రదించండి: 94944 41219
AJB- 235058

శిక్షణ

» సమ్మర్ క్యాంప్: యంగ్‌స్టార్ డాన్స్ ఇనిస్టిట్యూట్ AC. పిల్లలకు డాన్స్, ఆల్ వెస్ట్రన్ డాన్స్, జుంబా, ఏరోబిక్స్, HIP HOP ఏ వయస్సు వారికైనా నేర్పించబడును. సంప్ర: 98850 84443.
AJB- 51

WANTED

» పెస్ట్ కంట్రోల్ కంపెనీ విజయవాడ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. విద్యార్హత: 10th పాస్/ఫెయిల్ సెల్ నెం:96188 22664
AJB- 27

» విజయవాడ పరిసర ప్రాంతాలలో మగ సె.గార్డ్స్ కావలెను. 8గం., 12గం., వ: 20 to 45, చదువు: 8th to 10th. జీతం: 10k to - 15k ✆ 63002 05484, 73828 96676
AJB- 59

» VIBA EV Technologies (EV టెక్నీషియన్ కోచింగ్ సెంటర్) లో పనిచేయుటకు స్టాఫ్ అర్జంట్‌గా కావలెను. రిసెప్షనిస్ట్ - జీతం (12K to 15K). సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - ఆకర్షణీయమైన యువతులు (Female) కి అవకాశం (వయస్సు 20 to 35) జీతం (15K to 25K). ఆఫీస్ బోయ్ - జీతం (10K to 12K). EV టెక్నీషియన్ - జీతం (20K to 25k). D.No. 75-7-17, Opp. భవాని హాస్పిటల్, భవానీపురం, విజయవాడ - 520012. సెల్ : 93988 41896.
AJB- 170

» మెట్రో పాలిటన్ హోటల్ విజయవాడ స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, ఫీల్డ్ ఆఫీసర్ - సెక్యూరిటీ, సౌత్ ఇండియన్ చెఫ్, హౌస్ కీపింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్, ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598
AJB- 82

HOUSE FOR SALE

» 40,000/- అద్దె కలిగిన చ.గ. 89.47 రు 9 పోర్షన్‌లు, 9 సర్వీసులు గల పడమర ఉత్తరం కార్నర్ 3 అంతస్థుల బిల్డింగ్ అమ్మబడును. కొత్తపేట, 1-టౌన్, VJA. Cont : 98481 13815, 98857 40131
AJB - 235057

CHANGE OF NAME

» I, Called Pattikayala satyanarayana (Old Name) to Pathikayala Satyanarayana (New Name) S/o. Pathikayala Apparao Resident of D.No.5-6-36, Bhimanavari Street, Near Milk Project, Chittinagar, VIJAYAWADA-1, NTR District, Andhra Pradesh. I have Changed my Name to Pathikayala Satyanarayana S/o. Pathikayala Apparao. Here after my Name is Known as Pathikayala Satyanarayana
AJB- 225998

FLATS FOR SALE

» Newly constructed SKR Heights. 2 BHK flat.1200sft, East phase. ayyappanagar, veerasawarkar road, Vijayawada. Contact: 98492 33345
AJB- 235022

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ.290/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240